# 'కనువిప్పు'

రచన :
శ్రీ బుద్ధిరాజు నరసింహారావు.

"ఏమండీ...యిక నాకు యిక్కడ వుండడం యిష్టం లేదండీ! వేరేచోట ఇల్లు చూడకూడదా?' రమ నా దగ్గరగా కుర్చీమీద కూర్చుంటూ అంది.

'ఏం...ఎందుకలా అంటున్నావు?' నేను మేజోడు విప్పుతూ అడిగాను.

'చూడండీ శాంతి, సౌభాగ్యం ఇద్దరూ స్కూళ్ళకి వెళ్ళిపోతే రోజల్లా ఇంట్లో కూర్చుని బోర్ అవుతూ వుంటాను. అదికాక మన పొరుగింటి మాలతీ లేదూ... ఆవిడగారు రోజల్లా ఇక్కడ కూర్చుని నన్ను విసిగిస్తోంది.'

నేను నవ్వాపుకోలేకపోయాను, 'బాగుంది—చాలా బాగుంది...ఆడవాళ్ళంతా రోజల్లా కబుర్లు చెప్పుకుంటూ సంతోషిస్తారు. అలాంటిది నువ్వు విసిగిపోతున్నానంటున్నావు.'

'వద్దుబాబు...మాలతిలాంటి ఫ్రెండు నాకవసరంలేదు. ప్రతిరోజూ ఒకటే ఏడుపు. మొగుడు అలాంటివాడు, ఇలాంటివాడు. అతనికి చిరాకు ఎక్కువ. మాట మాటకీ చెయ్యి చేసుకుంటాడు. అర్జనకంటే ఖర్చులు ఎక్కువ...అయిదుగురు ఆడపిల్లల్లో ఎలాగో ఒకామెకి పెళ్ళి చేయగలిగాము. మిగతా నలుగుర్నీ ఎలాగో గట్టెక్కిస్తే దారీ తెన్నూ వుందని ఏవేవో మాటలు. ఈ మాటలు వినని రోజంటూ లేదు.'

'పాపం...వారుమటుకు ఏం చేస్తారు చెప్పు? ఆ శ్రీనివాసరావు పోస్టాఫీసులో క్లార్కుగా వున్నాడు. జీతం ఎంతయి వుంటుందో నీవే గ్రహించగలవు... అయిదుగురు ఆడపిల్లలంటే మజాకాలా? అందులోనూ ఈ కాలంలో ధరలిలా ఆకాశాన్ని అంటుకుపోతూ వుంటే...పాపం వారికి రోజులెలా గడుస్తున్నాయో. ఆ పరిస్థితులలో ఆయనలా చిరాకుపడి చీటికీ, మాటికీ భార్యపై చేయిచేసుకుంటే అందులో అతని తప్పేమీ లేదేమో! భార్యా భర్తలతోపాటు పిల్లలకి కూడా రెండే జతలు బట్టలున్నాయి. అవైనా మాసికలతో మాసిపోయి. పాపం వారి మనోభావాలను అర్థం చేసుకో డియర్!' నేను ప్రేమగా రమని చూస్తూ అన్నాను.

'శ్రీనివాసరావు క్లర్కయితే మీరేమయినా ఆఫీసరా? ఉన్న తేడా కాస్తా ఏమిటంటే, ఆయన పోస్టాఫీసులో వున్నాడు, మీరు ఏ. జీ. ఆఫీసులో.'

'తేడా వుంది రమా...మనకిద్దరే పిల్లలు...మన సంసారం పరిమితమైనది...అందుకే మనం వారికన్నా సుఖంగా వున్నాము.'

రమ లేచి కాఫీ తీసుకురావడానికి వెళ్ళిపోయింది. ఆమె కాఫీ తీసుకువచ్చేలోపల నేను బట్టలు మార్చుకుని లుంగీ కట్టుకున్నాను. హాయిగా ఊపిరి పీల్చుకుంటూ దినపత్రిక చూస్తున్నాను.

'శాంతి, సౌభాగ్యం ట్యూషన్ చదువుకోవడానికి వెళ్ళేరా?' నేను కాఫీకప్పు అందుకుంటూ అడిగాడు.

'అవును, ఈసారి హాఫ్‌యియర్లీ పరీక్షలలో వారిద్దరికీ మంచి మార్కులు వచ్చాయి' రమ నా కెదురుగా కూర్చున్నది.

'వెరీ గుడ్!'

'అన్నట్లు...ఓ మంచి మాట చెప్పనా?' రమ చిలిపిగా అంది.

'ఏమిటి...మళ్ళా ఏమైనా?' నేను కొంటెగా అన్నాను.

నా మాటలో దాగివున్న అర్థాన్ని ఆమె గ్రహించినట్లుంది, 'అది మరెన్నడూ జరగని పని...పొరుగింటి మాలతీగారు మళ్ళా తల్లికాబోతున్నారు.'

'అమ్మ బాబోయ్' ఆశ్చర్యంతోపాటు నేను బాధ

---

గారికి బ్రహ్మరథము పట్టిరి. కృష్ణ వీరి పలుకులు విని పొంగిపోయినది. 1933 సం॥మున బందరు పౌరుల ప్రోత్సాహమునను, కవి శిష్యుల యభినివేశమునను, శాస్త్రిగారికి జరిగిన షష్టిపూర్తి సన్మానము చరిత్రలో రమణీయము వీరి ప్రధాన శిష్యులు, కవి వరేణ్యులు, వనేకులు కావ్యోపహారము లర్పించి ధన్యులైరి.

[ఇంకావుంది.]

పడ్డాను కూడా, 'రమా! తెలిసుండి కూడా ఈ మానవులు ఎందుకలా కష్టాలకు గురవుతారు? శ్రీనివాసరావు విద్యావంతుడై వుండికూడా ఎందుకిలాంటి తప్పటడుగు వేస్తున్నాడో నా కర్థం కావడం లేదు. తన ఆర్థిక స్థితి గురించి కాకపోయినా భార్య ఆరోగ్యం గురించయినా ఆలోచించాలి కదా? మన రాష్ట్రంలో అనుక్షణం పెరుగుతున్న జనాభా గురించయినా ఆలోచించాలి కదా?'

'మాలతిగారికి ఈసారి మొగపిల్లాడు పుడతాడని దృఢనమ్మకం!'

'ఇంతకుక్రితం ప్రతిసారి వారిలాంటి ఆశే పెట్టుకున్నారు. కాని అది మన చేతుల్లో లేదు కదా? ఇద్దరు లేక ముగ్గురు తర్వాత ఇలాంటి ఆశ పెట్టుకోవడం వారి పొరపాటు. అప్పుడే వారు ఫామిలీ ప్లానింగ్ పై ఆచరించవలసింది. ఇలా ప్రతిసారీ మొగబిడ్డ పుడతాడని ఆశ పెట్టుకుంటే చివరకు ఏమవుతుంది. భార్య ఆరోగ్యం ఎంతలా దెబ్బతింటుంది? అసలే ఆర్థిక చిక్కులతో అవస్థపడుతున్నవారు ఏమౌతారు?'

'అది వారు ఆలోచించవలసిన విషయం!'

అకస్మాత్తుగా నాకు గోపాలకృష్ణ గుర్తొచ్చాడు, 'రమా...గోపాలకృష్ణ నీకు తెలుసు కదూ?'

'ఆఁ...మీ ఆఫీసులో పని చేసే...'

'అవును అతనే! అతనికి ఇద్దరు ఆడపిల్లలున్నారు. అతనూ ఇలాంటి ఆశలే పెంచుకుంటున్నాడు.

రమా ఖాళీ కప్పుని బల్లమీద పెడుతూ, 'మీరు నచ్చ చెప్పలేదా?' అంది.

'ఎంతగానో నచ్చచెప్పాను. అసలు వినిపించుకుంటే కదా?'

ఉన్నట్లుండి ఆమె కేదో ఆలోచన తట్టినట్లుంది, 'ఓ పని చేసి చూద్దామా? వచ్చేవారం ఓ నెల రోజులు సెలవుమీద మనం హైద్రాబాదు వెళుతున్నాము కదా? అప్పుడతన్ని ఆ నెలరోజులు ఇక్కడ వుండమనండి! ప్రస్తుతం అతను ఎవరో ఫ్రెండుతో వంటరిగా వుంటున్నాడు కదా? కనీసం ఓ నెలరోజులు భార్యాపిల్లలతో మనింట్లో వుంటాడు. యథార్థాన్ని ప్రత్యక్షంగా నిరీక్షించి అతనిలో మార్పు రావచ్చేమో?'

# రచయితలకు మనవి

★ ★ ★

యథారీతిగా జూన్ నెల 10 తేదీన "కథాంజలి" 4వ జన్మదిన సంచిక వెలువడుతుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంతో మీ ముందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియంది కాదు.

పాఠకుల హృదయాలను చూరగొనాలనే ఆకాంక్షతో ఈ జన్మదిన సంచికను సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలచాను. దీనికి సంబంధించిన పని కూడా ప్రారంభమయింది.

నా ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం అవశ్యం కావలసి ఉంటుందని నేను యిక్కడ వేరె చెప్పనక్కర్లేదు. చక్కని కథలతో పాటు రాజకీయ ఆర్థిక సాంఘిక, చారిత్రక విషయాల మీద వైజ్ఞానిక, కాంతులను ప్రసరించే వ్యాసాలను క్లుప్తంగా వ్రాసి రచయితలు 25-4-81 తేదీ లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితులలోను ఈ వ్యాసాలు అచ్చులో మూడు, నాలుగు పుటలకు మించకూడదు.

జన్మదిన సంచిక పని ప్రారంభమయిందని మరొకసారి రచయితలకు మనవి చేస్తున్నాను. వెంటనే వారు తమ వ్యాసాలను పంపి, "కథాంజలి" యొక్క ముందడుగుకు దోహదం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. ఎన్. రాఘవాచారి,
సంపాదకుడు.

'గుడ్ ఐడియా...అలాగే చేసి చూద్దాం రమా!' నేనామెను అభినందిస్తూ అన్నాను.

* * *

నేను, రమ చెప్పినట్లే చేసాను. హైదరాబాద్ కి వెళ్ళే ముందు గోపాలకృష్ణకి ఇల్లప్పజెప్పాను.

నెల గడిచాక నేనూ రమా, పిల్లలూ తిరిగివచ్చాము.

మేము రాకముందే గోపాలకృష్ణ తన పరివారాన్ని అనకాపల్లిలో దిగబెట్టి వచ్చాడు.

ఆ రెండో రోజు ఆఫీసునుండి తిరిగొస్తూవుంటే గోపాలకృష్ణ ఎదురయ్యాడు. 'సిద్ధార్థా...రా అలా తిరిగి వద్దాం.'

నేను పరీక్షగా అతన్ని చూశాను. కాని అతనిలో భావాలు అర్థం చేసుకోలేకపోయాను.

'పద...ఎక్కడికి వెళదాం?'

'అలా గంట స్తంభం దాకా వెళదాం.'

ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ బయల్దేరాం.

దారిలో ఏకాంతమైన ప్రదేశంలో గోపాలకృష్ణ నా చేయి పట్టుకుని గడ్డిమీద కూర్చోబెడుతూ, 'సిద్ధార్థా నాకు మంచి పాఠం నేర్పావు సుమీ!' అన్నాడు.

'ఏమిటది...నాకేం తెలియదే!' నేను నటిస్తూ అన్నాను.

మా పొరిగింటి శ్రీనివాసరావు ఎలాంటి పరిస్థితులకు గురవ్వుతున్నాడో ప్రత్యక్షంగా చవిచూసాను!'

'నువ్వు కూడా ఇప్పటినుండీ జాగ్రత్త పడకపోతే చివరికి నువ్వుకూడా అలాంటి పరిస్థితులనే ఎదుర్కోవలసివస్తుంది.'

'చూడు సిద్ధార్థా...నేను ఫామిలీ ప్లానింగ్ ని వ్యతిరేకించడం లేదు. కాని ఆపరేషన్ అంటే నాకు భయం. నా భార్యకు కూడా అంతే! అసలీ ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ వల్ల ఎందరో మరణిస్తున్నారని విన్నాను.'

'నువ్వలా భయపడటానికి కారణమేమిటంటే నువ్వీ విషయాలపై మంచి డాక్టర్లని కలుసుకుని సలహా పొందకపోవడమే. నువ్వనుకుంటునటువంటి దుష్పరిణామాలు లేమీ జరుగవు. నా మాట విని ఓ మంచి డాక్టర్ని లేదా పరివార నియోజన కేంద్రాన్నయినా సంప్రదించు, ఉచిత సలహా పొందగలవు. ఆపరేషన్ లేకుండాకూడా పరిమితకుటుంబానికై ఎన్నో మార్గాలున్నాయి. వాటిని విపులంగా తెలుసుకుని ఆచరిస్తే జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుంది.'

'రేపే నేను వారిని కలుస్తాను.' గోపాలకృష్ణ దృఢంగా అన్నాడు.

'శుభస్యశీఘ్రం!' అన్నాను సంతోషాన్ని ప్రకటిస్తూ

★

పూర్ణచంద్ర ఆర్ట్స్ వారి

"రంగుల నీడ"

చిత్రంలో

కవిత - వేణుగోపాల్.

★

